క్లుప్తంగా...

బస్ షెల్టర్‌ను ఆధునీకరించాలని వినతి



ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌కు వివరిస్తున్న శివరామకృష్ణ

కాప్రా: గాంధీనగర్‌లోని ఆర్టీసీ బస్ షెల్టర్ కొందరు వ్యక్తులు కూల్చేయడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సోమవారం గాంధీనగర్ యూత్ అసోసియేషన్ ప్రతినిధి శివరామకృష్ణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. తక్షణమే ప్రయాణికుల సౌకర్యార్థం నూతన బస్ షెల్టర్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇంతకుముందు ఉన్న బస్ షెల్టర్‌ను కొందరు వ్యక్తులు కూలగొట్టిన ఫొటోలను చూపిస్తూ పరిస్థితిని వివరించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

కాన్షీరాంకు కవి జయరాజ్ అభినందనలు



కాన్షీరాంను అభినందిస్తున్న కవి జయరాజ్

మల్లాపూర్: నగరంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ కుమారుడు సింగర్ నల్లా కాన్షీరాం శిల నీవే.. శిల్పం నీవే అనే పాటను పాడినందుకు ప్రముఖ గేయ రచయిత జయరాజ్ నల్లా కాన్షీరాంను అభినందించారు. అనంతరం జయరాజ్ మాట్లాడుతూ చిన్నారి నల్లా కాన్షీరాంకు ఉజ్వల భవిష్యత్ ఉందన్నారు. చిన్న వయస్సులోనే పాటలు పాడి అందరినీ మంత్ర ముగ్ధుల్ని చేయడం అభినందనీయన్నారు.


బీఆర్‌ఎస్ గెలుపు కోసం కృషి చేద్దాం



ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ హేమలతారెడ్డి

బోడుప్పల్: కార్యకర్తలు, నాయకులు బీఆర్‌ఎస్ గెలుపు కోసం కృషి చేద్దామని 18వ డివిజన్ కార్పొరేటర్ పులకండ్ల హేమలతారెడ్డి అన్నారు. 18వ డివిజన్‌లోని సరస్వతినగర్ కాలనీలో సోమవారం ఇంటింటి కార్యక్రమంలో పాల్గొని ప్రచారం నిర్వహించారు. తమ డివిజన్‌లో కల్పించిన మౌలిక వసతులను వివరిస్తూ బీఆర్‌ఎస్‌కు ఓటేయ్యాలని ఆమె కోరారు. పేద, మధ్యతరగతి ప్రజా సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పులకండ్ల జంగారెడ్డి, 18వ డివిజన్ ప్రధాన కార్యదర్శి ప్రమోద్‌కుమార్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

అశోక్‌నగర్ రైల్వే ట్రాక్ వద్ద గంజాయి లభ్యం



ఉప్పల్: మల్లాపూర్ అశోక్ నగర్ రైల్వే ట్రాక్ వద్ద గంజాయి లభించింది. విశ్వసనీయ సమాచారం మేరకు ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు, సీఐ చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం రైల్వే ట్రాక్ వద్దకు గంజాయి వస్తుందన్న సమాచారం మేరకు రెండు కిలోల బరువు ఉన్న ఆరు గంజాయి ప్యాకెట్లు ట్రాక్ వద్ద లభ్యం కావడంతో వాటిని స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. వీటి విలువ దాదాపుగా రూ.3 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. ఉప్పల్ ఎక్సైజ్ టీం, అధికారులు ఉన్నారు.

అన్ని సమస్యలను పరిష్కరిస్తా



యాప్రాల్‌లో కాలనీలవాసులతో సమావేశమైన మర్రి రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్: మల్కాజిగిరిలో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయమని బీఆర్‌ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని యాప్రాల్‌లోని సాయికృప కాలనీ, శాంతినగర్, స్వర్ణాంధ్ర ఫేజ్–1, 2 కాలనీల సభ్యులతో సోమవారం మర్రి రాజశేఖర్‌రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కాలనీల వాసులు కోరారు. తప్పకుండా ఎన్నికల తరువాత కాలనీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అండగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం

గౌతంనగర్: కార్మికులకు అండగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉందని మల్కాజిగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో జ్యోతినగర్ కమ్యూనిటీ హాల్‌లో పంగ కిషన్ అధ్యక్షతన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మర్రి రాజశేఖర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు ప్రమాద బీమా పథకాల కోసం పీయూసీకి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అనంతరం కార్మిక సంఘాలు మర్రి రాజశేఖర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ జి.సూర్యనారాయణరెడ్డి, వేముల మారయ్య, నారాయణ, ప్రభాకర్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు టి.అలోక్, నర్సింగ్, సుధా, నాని, అనిల్, లడ్డు, శంకర్, రాజు, నరసింహ, బాబు, జగన్, నరసింహ పాల్గొన్నారు.



జ్యోతినగర్‌లో జరిగిన భవన నిర్మాణ కార్మికులు సమావేశంలో మర్రి రాజశేఖర్‌రెడ్డి

సీసీ కెమెరాలతో నేరాలకు చెక్



సీసీ కెమెరాల ప్రారంభోత్సవంలో ప్రభాకర్‌గౌడ్, శివశంకర్

బోడుప్పల్: నేరాలను అదుపు చేయడంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని బోడుప్పల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్‌గౌడ్ అన్నారు. చెంగిచర్ల శివదుర్గ కాలనీలో మాజీ వార్డు సభ్యులు కుర్రి శివశంకర్ సొంత నిధులు రూ.4.70 లక్షలతో ఏర్పాటు చేసిన 31 సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీ కెమెరాలతో దొంగతనాలు జరగకుండా పూర్తి నివారించవచ్చన్నారు. కెమెరాల ఏర్పాటుతో ఎలాంటి ఘటనలు జరిగినా క్షణాల్లో తెలుసుకోవచ్చన్నారు. సీసీ కెమెరాలు ఉండటం వల్ల అసాంఘిక కార్యకలాపాలు పాల్పడే వారికి భయం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, అధ్యక్షులు బింగి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, కాలనీ ప్రతినిధులు హరికృష్ణ, ప్రభాకర్ పాల్గొన్నారు.

పేదోడి నేస్తం.. హస్తం గుర్తు



కాంగ్రెస్‌కు మద్దతు తెలుపుతున్న ఉప్పల్ తోపుడు బండ్ల సంఘం ప్రతినిధులు

ఉప్పల్: హస్తం గుర్తు.. పేదోడి నేస్తమని.. అన్ని వర్గాల వారిని ఆదరించి అక్కున చేర్చుకునేదే కాంగ్రెస్ పార్టీ అని ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లలో నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులతో కలిసి గడప గడపకు తిరిగి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఉప్పల్ తోపుడు బండ్ల సంఘం ప్రతినిధులు తమ మద్దతును ప్రకటించారు. పరమేశ్వర్‌రెడ్డిని గెలిపించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నాగూర్ భాష, మల్లికార్జున్, హుస్సేన్, బీరయ్య, పీరయ్య, సిద్దమ్మ తదితరులు ఉన్నారు.

న్యాయం చేయండి..

కృష్ణానగర్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌వాసులు



వంపుగూడలో సమావేశంలో బాధితులు

కుషాయిగూడ: ఎన్నో కలలు కని అప్పు చేసి కొనుగోలు చేసిన మా ప్లాట్లు మాకు దక్కేలా చూసి న్యాయం చేయాలని వంపుగూడ కృష్ణానగర్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు కోరుతున్నారు. మా ప్లాట్లను కబ్జా చేసేందుకు కుట్ర పన్నుతున్న వ్యక్తి నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ ప్లాట్ల యజమానులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రతినిధులు భువన్‌రెడ్డి, కోటిరెడ్డితో పాటు పలువురు మాట్లాడుతూ వంపుగూడలోని సర్వే నంబర్లు 639బై1, 643బై1, 644బై1, 647బై1, 648, 654లలోని 61.39 ఎకరాల్లో 1971లో వంపుగూడ గ్రామపంచాయతీ లే అవుట్ చేసి ప్లాట్లు విక్రయించినట్లు తెలిపారు. ఈ క్రమంలో 1983 నుంచి 2000 సంవత్సరం వరకు పట్టాదారుల నుంచి 706 ప్లాట్లు కొనుగోలు చేశామన్నారు. ఇంటి అనుమతులు పొందిన వారు ఇళ్ల నిర్మాణాలు చేపట్టగా.. మరికొంత మంది ప్రహరీల నిర్మాణం చేసుకున్నట్లు తెలిపారు. అయితే 2000 సంవత్సరంలో ప్లాట్లను కబ్జా చేసేందుకు కుట్ర చేయగా న్యాయ పోరాటం చేసి రెవెన్యూ అధికారులు, కోర్టును ఆశ్రయించామన్నారు. అధికారులు, కోర్టు తమకు అనుకూలంగా తీర్పునిచ్చిందన్నారు. అయినా కబ్జాదారులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వాపోయారు. న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

బీఆర్‌ఎస్‌లోకి శ్రీరామ్‌నగర్ కాలనీవాసులు



బీఆర్‌ఎస్‌లో చేరుతున్న నాచారం శ్రీరామ్‌నగర్ కాలనీవాసులు

మల్లాపూర్: నాచారం డివిజన్ శ్రీరామ్‌నగర్ కాలనీ వాసులు సుమారు 300 మంది బీఆర్‌ఎస్‌లో చేరి బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి పూర్తి మద్దతు తెలిపారు. సోమవారం బీఆర్‌ఎస్ గ్రేటర్‌నాయకులు సాయిజెన్ శేఖర్ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మహ్మద్ యూసుఫ్, మల్లిఖార్జున్‌గౌడ్, కృష్ణగౌడ్, బాబు, విశ్వనాథ్‌గౌడ్, జమాల్, బుచ్చిరెడ్డి, గౌస్, వెంకట్‌రెడ్డి, కృష్ణ, వెంకటయ్య, యాదగిరిగౌడ్, సంపత్, పరమేష్, రాములు, పద్మ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మేకల ముత్యంరెడ్డి, మేడల మల్లిఖార్జున్‌గౌడ్, అంజి, కర్ణ, శివ, రామచందర్, మారయ్య, భూపాల్‌రెడ్డి, ఆశు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌బీకాలనీలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

కుషాయిగూడ: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం కుషాయిగూడ పోలీసులు మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కుషాయిగూడ ఏసీపీ రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మార్చ్ భారత్ ఫంక్షన్ హాల్ నుంచి ఫేస్–1 గ్రౌండ్ వరకు 3 కిలోమీటర్ల సాగింది. ఎన్నికల సమయంలో సమస్యాత్మక ప్రాంతాల్లో మార్చ్ నిర్వహించి ఓటర్లను చైతన్య పరిచేందుకు ఈ మార్చ్ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎస్‌ఐలు ఉపేందర్‌యాదవ్, షఫి, భద్రయ్య, వెంకన్న, సిబ్బంది, సీఐఎస్‌ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



మైనంపల్లి హన్మంతరావు గెలుపు ఖాయం



మాట్లాడుతున్న కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్

అల్వాల్: మల్కాజిగిరిలో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు గెలుపు ఖాయమని మచ్చబొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ నేత బొబ్బిలి సురేందర్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికలలో మైనంపల్లి హన్మంతరావు గెలుపుకు సమష్టిగా కృషి చేయాలని పేర్కొన్నారు.

మర్రి రాజశేఖర్‌రెడ్డిని గెలిపించుకుందాం



అల్వాల్: మల్కాజిగిరిలో బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి గెలుపునకు సమష్టిగా కృషి చేద్దామని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం అల్వాల్ డివిజన్ పరిధిలోని భారతినగర్, రామ్‌నగర్, మారుతినగర్, తదితర కాలనీలలో ఆమె మర్రి రాజశేఖర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.

అర్హులు ఓటును సద్వినియోగం చేసుకోవాలి



అల్వాల్: అర్హులైన విద్యార్థులు ఓటును వినియోగించుకోవాలని మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శైలజ అన్నారు. మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం సేవా విభాగం, మేడ్చల్–మల్కాజిగిరి కాలెక్టరేట్ విభాగం ఆధ్వర్యంలో మిషన్–29లో భాగంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శైలజ హాజరై మాట్లాడుతూ 2018 మల్కాజిగిరి అసెంబ్లీ ఎన్నికల్లో 53.19 ఓటింగ్ శాతం నమోదైందని తెలిపారు. ఈసారి అదనంగా 10 శాతం ఎక్కువగా 63 శాతం నమోదు కావాలని, అందుకు విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

గ్యారంటీ పథకాలు పేదలకు వరం



మాట్లాడుతున్న కాంగ్రెస్ ఉప్పల్ అభ్యర్థి పరమేశ్వర్‌రెడ్డి

రామంతాపూర్: ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రామంతాపూర్‌లోని గుప్తా గార్డెన్‌లోని అపార్ట్‌మెంట్లు గృహ సముదాయాల సమావేశాన్ని నిర్వహించారు. ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన గ్యారంటీ పథకాలు పేదలకు వరం అన్నారు. విజయం సాధించిన తర్వాత ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి డివిజన్‌లో క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేత కంది ఆదిరెడ్డి, యువజన కాంగ్రెస్ నేత అరుణ్, పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, నేతలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లోకి భారీగా చేరికలు



ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న నేతలు

ఉప్పల్: ఉప్పల్ డివిజన్ బీఆర్‌ఎస్ నేత పూడూరి జితేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పండ్ల కిషన్, బిక్కు, దయానంద్ సమక్షంలో ఉప్పల్ డివిజన్‌కు చెందిన యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్ ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని సూచించారు.


రాష్ట్రానికి కేసీఆర్ శ్రీరామరక్ష



బీఎల్‌ఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న పలువురు నేతలు

కాప్రా: రాష్ట్రానికి సీఎం కేసీఆర్ మాత్రమే శ్రీరామ రక్ష అని ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం సైనిక్‌పురిలోని తన కార్యాలయంలో పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు, నేతలు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, పేదల కోసం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా బీఎల్‌ఆర్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న వ్యక్తి సీఎం కేసీఆర్ అన్నారు.

అవినీతి ప్రభుత్వాన్ని తరిమికొడదాం



గడప గడపకు ప్రచారంలో వజ్రేష్‌యాదవ్

కాంగ్రెస్ మేడ్చల్ అభ్యర్థి వజ్రేష్‌యాదవ్

బోడుప్పల్: అవినీతి బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని తరిమికొడదామని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సాయిరాంనగర్, న్యూ మారుతీనగర్, బృందావన్ కాలనీల్లో నిర్వహించిన గడప గడప కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొంది, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేయనున్నట్లు వెల్లడించారు. ఆరు గ్యారెంటీ పథకాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. కార్యకర్తలు, నాయకులు కష్టపడి కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, నేతలు బొమ్మక్ రమేష్, రాపోలు శంకరయ్య, కిషన్‌చారి, తోటకూర రవీందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ బీజేపీ టికెట్‌ను బీసీకి ఇవ్వాలి

ఉప్పల్: రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తారని ప్రకటించినందున ఉప్పల్ బీజేపీ టికెట్‌ను బీసీకి కేటాయించాలని కోరుతూ బీజేపీ ఓబీసీ మోర్చా నేత ఉప్పొజు బలవంతచారి, మారేడు పాక రమేష్‌చారి, జాజుల నాగేశ్వర్‌గౌడ్, బింగి దశరథ్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ఉప్పల్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్వాతంత్య్రం వచ్చి 75 వసంతాలు పూర్తయినా ఇప్పటి వరకు బీసీ ముఖ్యమంత్రి లేకపోవడం బాధాకరం అన్నారు. ఉప్పల్ బీజేపీ టికెట్‌ను బలవంతచారికి కేటాయించాలని కోరారు.

బీఆర్‌ఎస్‌కు విశేష స్పందన

కుషాయిగూడ: బీఆర్‌ఎస్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ అన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా సోమవారం డివిజన్ పరిధిలోని డైమండ్స్ హిల్స్ కాలనీలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నేతలు వంజరి ప్రవీణ్, శేఖర్‌గౌడ్, భాగ్యమ్మ, ఫర్వీన్,అలివేలు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



డైమండ్స్‌హిల్స్ కాలనీలో ప్రచారంలో కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి



రామంతాపూర్‌లో బీఆర్‌ఎస్ ప్రచారంలో రావుల శ్రీధర్‌రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి



మల్లాపూర్‌లో బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

హామీ ఇస్తేనే.. ఓటేస్తాం..



కాప్రా కాలనీస్ కో ఆర్డినేషన్ కమిటీ సర్వసభ్య సమావేశంలో ప్రతినిధులు

కాప్రా: రానున్న ఎన్నికల్లో ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతు పలకాలంటే తమ డిమాండ్లను నెరవేర్చేందుకు హామీ ఇవ్వాలని కాప్రా కాలనీస్ కో ఆర్డినేషన్ కమిటీ(కేసీసీసీ) ప్రతినిధులు అన్నారు. ఆదిత్యనగర్ పార్క్‌లో కేసీసీసీ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఉప్పల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. 67 కాలనీలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు తమ ప్రతిపాదనలు వారి ముందు పెట్టారు. కాప్రా చెరువు సుందరీకరణ, ఉద్యానవనం, బయోడైవర్సిటీ పార్కు, 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రి, స్విమ్మింగ్ పూల్‌తో కూడిన అన్ని సౌకర్యాలతో స్పోర్ట్స్ కాంప్లెక్స్, ప్రభుత్వ కాలేజీ, రాధిక చౌరస్తాలో ట్రాఫిక్ ఇబ్బందులు తొలిగించేలా ఫ్లైఓవర్ నిర్మాణం, ఈసీఐఎల్ క్రాస్ రోడ్డు వరకు మెట్రో విస్తరణ తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. కేసీసీసీ ప్రతిపాదనలపై బండారి లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అధ్యక్షుడు నాగిరెడ్డి సంజీవరెడ్డి, కార్యదర్శి మధుకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రామాచార్యులు, ప్రతినిధులు సూడుగు మహేందర్‌రెడ్డి, ప్రసాద్, సుబ్రహ్మణ్యం, సురేష్, రఘు, శేషుబాబు, వల్లి, మల్లారెడ్డి, సుబ్బలక్ష్మి, జ్యోతి, నర్సింహరెడ్డి, జయరాం, సుబ్రహ్మణ్యం, లక్ష్మీనారాయణ, చంద్రారెడ్డి, తిరుపతిరెడ్డి, సురేష్‌చంద్ర, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.